# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 168 సోమవారం 22 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209




ఘనంగా మహంకాళి

## బోనాల పండుగ

### భారీగా తరలివస్తున్న భక్తులు


సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ ఘనంగా జరుగుతోంది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. మహంకాళికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహాకాళి అమ్మవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు జరుపుకునే పవిత్రమైన రోజున అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో వందల ఏళ్లుగా బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఎవరు ఏ రంగంలో ఉన్నా.. ఎంత స్థాయిలో ఉన్నా దేవతలను పూజించే విధానాలు ఒకేలా ఉంటాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందామని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని అధికారులను సీతక్క ఆదేశించారు. తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్.. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టువస్త్రాలతో పాటు అమ్మవారికి తొలి బోనం

2లో

మోదీ మాట్లాడేటప్పుడు

## సభలో అడ్డుపడకండి

### అఖిలపక్షంలో రాజ్‌నాథ్ అప్పీల్



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : పార్లమెంటు ఉభయసభల్లో సభ్యులు మాట్లాడేటప్పుడు ఇతర సభ్యులు అడ్డుపడరాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ఆదివారంనాడు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అప్పీల్ చేశారు. ఇటీవల రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పేందుకు ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతుండగా ఉభయసభల్లో సభ్యులు అడ్డుతగలడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ ఈ విజ్ఞప్తి చేశారు. ఇదెంత మాత్రం పార్లమెంటరీ సంప్రదాయం కాదన్నారు. అఖిలపక్ష సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ విషయం మీడియాకు తెలిపారు.సభ్యులంతా ప్రజాసామ్య పరిపుష్టతకు కృషి చేయాలని, సభా కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదని అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తి చేసినట్టు రిజిజు తెలిపారు. వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలు చేసిన అన్ని పార్టీలు ఫ్లోర్ లీడర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభలను సజావుగా నడిపే బాధ్యత ఇటు ప్రభుత్వంతో పాటు అటు విపక్షాలకు కూడా ఉంటుందన్నారు.

**స్పెషల్ కేటగిరి స్టేటస్‌కు డిమాండ్లు..**

కాగా, బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక కేటగిరీ స్టేటస్ ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో జేడీయూ, వైఎస్ఆర్‌సీపీ కోరినట్టు కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక కేటగిరి స్టాటస్

2లో



## ఆ విషయంలో నెహ్రూ తర్వాత మోడీనే

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు : 2024పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులన్నీ బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, కుట్రలు చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్

2లో

కేంద్రంలో కుప్పకూలనున్న

## బీజేపీ ప్రభుత్వం

### అఖిలేష్ నోట మళ్లీ అదేమాట



కోల్‌కతా, తెలంగాణ ముచ్చట్లు : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోసపూరిత ఎత్తుగడలతో అధికారం నిలబెట్టుకుంటోందని, త్వరలోనే ఆ ప్రభుత్వ కప్పుకూలుతుందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ జోస్యం చెప్పారు. పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో ఆదివారంనాడు జరిగిన టీఎంసీ ధర్మతలా ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, అడ్డదారులు తొక్కయినా అధికారాన్ని కైవసం చేసుకోవాలని కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.

2లో

పెద్దవాగు

## ఘటన బాధాకరం



భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : పెద్ద వాగు ఘటన చాలా బాధాకరమని, ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిన సమాచారం తెలియగానే ఎంతో తల్లడిల్లిపోయానని, హెలి కాప్టర్ ఆలస్యం అయితే ఏమైనా ప్రాణ నష్టం వాటిల్లిందని ఎంతో మదన పడ్డానని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలంలో ఇటీవల భారీ వర్షాలకు గండిపడ్డ పెద్దవాగు ప్రాజెక్టును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పంపే హెలి కాప్టర్ ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతో ఏలూరు నుంచి రప్పించామని, జిల్లా కలెక్టర్, ఎస్పీలు అప్రమత్తంగా ఉండటంతో వరదలో చిక్కిన 38 మందిని రక్షించడం

2లో



## భాగ్యనగరానికి భారీ వర్ష సూచన

### ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : మరో రెండు రోజుల పాటు భాగ్యనగరంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. సిటీకి ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కాగా మూడు రోజులుగా నగరాన్ని ముసురు వీడడంలేదు. జంట జలాశయాలు

2లో

## వైసీపీ వాళ్లు అప్పుడే కుక్కల్లాగా వెంటపడుతున్నారు: నాగబాబు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కొన్ని రోజుల్లో కూటమి ప్రభుత్వంపై శవరాజకీయాలు మొదలుపెట్టిన వైఎస్సార్‌సీపీపై జనసేన కీలక నేత నాగబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులే అయ్యిందని, అప్పుడే వైసీపీ వాళ్లు మొరగడం ప్రారంభించారని మండిపడ్డారు. “మేము కనీసం ఆరు నెలలు అయినా ఆగి చూశాం.

## జేఎన్‌టీయూ షాన్‌దార్..

- ఇంజినీరింగ్ విద్యలో వర్సిటీ మేటి
- టాప్‌టెన్‌లో ఒకరు..వెయ్యిలోపు 31 మంది
- మొత్తం 690 సీట్లలో ఒక్కటీ మిగల్లేదు
- మొదటి విడత కేటాయింపులోనే సీట్లన్నీ భర్తీ




హైదరాబాద్ సిటీ, తెలంగాణ ముచ్చట్లు : నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యకు కేరాఫ్?గా నిలిచిన జేఎన్‌టీయూకు ఏటా క్రేజ్ పెరుగుతోంది. ప్రైవేటు కాలేజీలకు తీసిపోని

2లో



ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ అవగాహనా రాహిత్యాన్ని

## బయట పెట్టుకున్నారు

సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్ల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ నిధులను ఎక్కువగా ఖర్చుపెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం రోజున ఢిల్లీలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆయన చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు ఖండించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..” మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయ విమర్శలు కట్టిపెట్టి కాళేశ్వరాన్ని పునర్ వినియోగంలోకి తేవడంపై శ్రద్ధ పెట్టాలి. ఢిల్లీ వేదికగా ఆయన తన అవగాహనా రాహిత్యాన్ని బయట పెట్టుకున్నారు. మేడిగడ్డ వద్ద అన్ని చర్యలు తీసుకున్నామని అంటూనే మట్టి పరీక్షలు సాధ్యపడలేదని చెప్తున్నారు. వరద రాకముందే సాంకేతిక పరీక్షలు పూర్తి చేయకపోవడానికి నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యమే కారణం. వరదల దృష్ట్యా పరీక్షలు ఆపేశామని చెప్పడం బాధ్యత రాహిత్యానికి నిదర్శనం కాదా?. రక్షణ

2లో

# సంపాదకీయం

## అప్పుడు కూడా భయపెట్టే పార్టీలో చేర్చుకున్నారా కేటీఆర్?

తాము చేస్తే నీతి.. ఎదుటోడు చేస్తే అవినీతి అన్నట్లు మాట్లాడటంలో అర్థం లేదు. ఇప్పుడు తెలంగాణలో అలాంటి సీనే కనిపిస్తోంది. ఎన్నికల్లో ఓటమితో పదేళ్ల అధికారం చేజారి పోయిన గులాబీ పార్టీ.. రేవంత్ సర్కారు కొలువు తీరిన మూడో రోజునే.. ఆర్నెల్లకు మించి ఆ పార్టీ అధికారంలో ఉండదంటూ ప్రకటనలు చేయటం తెలిసిందే. ప్రభుత్వం కూలిపోతుందంటూ కూల్చే ప్రయత్నాలు ముమ్మరం చేసిన వేళ.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి రేవంత్ మాటల్లో తప్పు పట్టాల్సిన అవసరం ఏమిటి? తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను భయపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరుస్తున్నారంటూ గవర్నర్ ను కలిశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల టీం. ఈ సందర్భంగా గవర్నర్ రాధాక్రిష్ణన్ కు వినతిపత్రం ఇస్తూ.. న్యాయం చేయాలని కోరారు. భయపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చారన్న వాదనను తెర మీదకు తీసుకొస్తున్న కేటీఆర్ అండ్ కో ఒక సూటి ప్రశ్నకు సమాధానం చెప్పాలి. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వం ఎన్నికైన రెండు దఫాలు.. విపక్షం నుంచి పోటీ చేసి గెలిచిన వారంతా కారు పార్టీలోకి ఎలా చేరినట్లు? కాంగ్రెస్ పార్టీలోకి ఈ రోజున భయపెట్టి చేర్చుకుంటే.. అప్పట్లో కారు పార్టీలో కూడా భయపెట్టే చేర్చుకున్నారా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పేదెవరు? నిజానికి గవర్నర్ కు తాజాగా వినతిపత్రం అందించిన గులాబీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు.. కేసీఆర్ సర్కారు హయాంలో ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచి.. కారు పార్టీ తీర్థం పుచ్చుకున్న వారే. వినతిపత్రం ఇస్తూ ఫోటోకు ఫోజు ఇచ్చిన మాగంటి గోపీనాథ్.. వివేకానంద.. మల్లారెడ్డి.. సబితా ఇంద్రారెడ్డితో సహా పలువురు ఈ కోవలోకి చెందిన వారే. అప్పుడు గుర్తుకు రాని నీతి.. కేటీఆర్ కు ఇప్పుడే ఎందుకు గుర్తుకు వస్తుంది? నిజానికి రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ.. పాలన చేసేందుకు వీలుగా కొంత కాలం వేచి చూసే ధోరణిని ప్రదర్శించినా.. ఆర్నెల్లలో ప్రభుత్వం పడిపోతుందని ఒకరంటే.. కాదు మూడు నెలల్లోనే ప్రభుత్వానికి నూకలు చెల్లుతాయంటూ పోటీ ప్రకటనలు చేయకుండా ఉండి ఉంటే.. రేవంత్ ప్రభుత్వం గులాబీ ఎమ్మెల్యేల్ని పార్టీలో చేర్చుకునే కార్యక్రమాన్ని తప్పు పట్టేవాళు.. ఓవైపు ప్రభుత్వం కూలిపోతుందంటూ అల్టిమేటం ఇచ్చినప్పుడు.. పార్టీలో చేర్చుకోవటానికి మినహా ఉండే అల్టర్ నేట్ ఇంకేం ఉ ంటుంది? చేసుకున్నోడికి చేసుకున్నంత అని ఊరికే అనరు కదా? ఈ చిన్న విషయాన్నికేటీఆర్ అండ్ కో ఎందుకు మర్చిపోతున్నట్లు?

## భాగ్యనగరానికి భారీ వర్ష సూచన

జలకళ సంతరించుకున్నాయి. హుస్సేన్ సాగర్ అయితే నిండు కుండలా తలపిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు హుస్సేన్ సాగర్‌కు వరద నీరు పోటెత్తుతోంది. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాళాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద నీరు వస్తోంది. హుస్సేన్ సాగర్‌కు ఇన్ ఫ్లో 1517 క్యూసెక్కుల వరద నీరు ఉండగా.. ఫుల్ ట్యాంక్ లెవెల్‌కు చేరువలో నీటి మట్టం ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటి మట్టం 513.23 మీటర్లు.. ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. దీంతో అధికారులు. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ఔట్ ఫ్లో 998 క్యూసెక్కుల నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. కాగా శుక్రవారం రాత్రి మొదలై శనివారంఅంతా కురుస్తూనే ఉంది..! కొన్ని చోట్ల జల్లులుగా.. ఇంకొన్నిచోట్ల భారీ వర్షంగా..!దీంతో రాష్ట్రం తడిసి ముద్దయింది..! జన జీవనం స్తంభించింది..! ఎటుచూసినా చెరువులు, వాగులు జలకళసంతరించుకున్నాయి. చాలాచోట్ల భూగర్భ జల మట్టం పెరిగింది. వర్షాలు మెట్టపంటలకు ఊపిరిపోశాయి. వరినాట్లు ఊపందుకోనుండగా పత్తి సాగుకు మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను వర్షం వీడడం లేదు. చర్ల మండలంలో అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దుమ్ముగూడెంలో9,మణుగూరు,జూలూరుపాడు,వేంసూరు, కామేపల్లిలో 7, సింగరేణి, పినపాకలో 6 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసింది.

**రాష్ట్రంలో నేడూ భారీ వర్షాలు**

రాష్ట్రంలోఆదివారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలో భారీ వర్షాలకు అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా సగటున 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. ఇంకా 50 మండలాల్లో 20–59 శాతం లోటు వర్షపాతం నెలకొందని పేర్కొంది.

**సీఎస్ ఆదేశాలు ఇవే...**

మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా వర్షం కుమ్మేస్తోంది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తర తెలంగాణాలోని 11 జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు.

## ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ అవగాహనా రాహిత్యాన్ని బయట పెట్టుకున్నారు

కోసం సూచనలు చేయడంలో దారుణంగా విఫలం అయింది. నివేదికను తెప్పించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది. మేడిగడ్డ బ్యారేజీకి ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత. తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టు కడతామని మంత్రి ఉత్తమ్ చెప్తున్నారు. తుమ్మిడి హట్టిలో బ్యారేజీ ఏ ఎత్తు వద్ద కడతారో చెప్పాలి. 152మీటర్ల వద్ద కట్టాలని భావిస్తే ముందు మహారాష్ట్రను ఒప్పించాలి. ఆనాడు మహారాష్ట్రను ఒప్పించలేక పనులు చేయకుండా వదిలేసింది ఎవరు? ఆ వైఫల్యం మీది కాదా?. తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజీ కట్టినా లిఫ్ట్ లేకుండా ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు వెళ్లవని ఉత్తమ్‌కు తెలీదా?" అని అన్నారు.

## జేఎన్‌టీయూ షాన్‌దార్

విధంగా విద్య, చక్కటి వసతులు కల్పిస్తుండడంతో వర్సిటీలో అభ్యసించేందుకు విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. ఎప్‌సెట్–2024 మొదటి విడత సీట్ల కేటాయింపులో టాపర్ల చూపంతా జేఎన్‌టీయూ వైపు మళ్లడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో లేని విధంగా హైదరాబాద్ జేఎన్‌టీయూ కాలేజీలో చదివేందుకు టాప్‌టెన్(%శీజు్ వఅ%)లో ఒకరు, వెయ్యిలోపు ర్యాంకర్లలో 31మంది ఆప్షన్లు ఎంచుకోవడం విశేషం. ఎప్‌సెట్‌లో 9వ ర్యాంకు సాధించిన కొణతం మణితేజ కంప్యూటర్ సైన్స్ చదివేందుకు ఆప్షన్ ఇచ్చుకోగా, సీటు లభించింది. మరోవైపు వెయ్యిలోపు ర్యాంకులు పొందిన మరో 31 మంది అభ్యర్థులు కూడా జేఎన్‌టీయూలో వివిధ కోర్సులు చదివేందుకు ఆసక్తి చూపడం పట్ల సీనియర్ విద్యార్థులు, ఆచార్యుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

**మొదటి ప్రాధాన్యత సీఎస్ఈకే**

జేఎన్‌టీయూ కాలేజీలో చదివేందుకు ఆసక్తి చూపిన టాప్ ర్యాంకర్లలో ఎక్కువశాతం తమ తొలి ఆప్షన్‌ను కంప్యూటర్ సైన్స్‌కే ఇచ్చారు. వెయ్యిలోపు ర్యాంకుల్లో జేఎన్‌టీయూ కాలేజీని ఎంచుకున్న అభ్యర్థులు మొత్తం 27మంది ఉండగా, ఇందులో సీఎస్ఈ కోర్సులో24 మందికి సీట్లు లభించాయి. మరో ఐదుగురు సీఎసఈ అనుబంధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్‌లెర్నింగ్ కోర్సును ఎంచుకున్నారు. కాగా ఇద్దరు అభ్యర్థులు తమ తొలి ప్రాధాన్యతను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌కు ఇవ్వగా, ఒకరికి సైబర్ సెక్యూరిటీ కోర్సులో సీటు లభించింది. గ్రేటర్ పరిధిలో ఉన్న మరొక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఓయూ ఇంజనీరింగ్ కాలేజీకి ఈ ఏడాది వెయ్యిలోపు ర్యాంకర్లలో కేవలం ముగ్గురు మాత్రమే ఆప్షన్లు ఇవ్వడం గమనార్హం. ఈ ముగ్గురు అభ్యర్థులు కూడా సీఎస్ఈ కోర్సులోనే సీట్లు దక్కించుకున్నారు.

**690 సీట్లలో ఒక్కటీ మిగల్లేదు**

జేఎన్‌టీయూ హైదరాబాద్ కాలేజీలో మొత్తం 11 ఇంజనీరింగ్ కోర్సులు ఉండగా, ఫస్టియర్ బీటెక్‌లో సీఎస్ఈ, ఏఐఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఈసీఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్, మెటలర్జీ, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, జియో ఇన్ఫర్మేటిక్స్ కోర్సుల్లో 66 చొప్పున మొత్తం 690 సీట్లున్నాయి. ఏ బ్రాంచ్‌లోనూ ఒక్కసీటు కూడా మిగలకపోవడం విశేషమని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.నర్సింహారెడ్డి అన్నారు. ఐఐటీలతో సమానంగా జేఎన్‌టీయూ కాలేజీలోని కొన్ని విభాగాల్లో వరల్డ్‌క్లాస్ ల్యాబొరేటరీలు, ఇతర సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది కంప్యూటర్ సైన్స్‌లో అత్యధికంగా ఒక విద్యార్థికి రూ.52 లక్షల ప్యాకేజీతో ప్లేస్‌మెంట్ లభించిందని వెల్లడించారు.

## ఘనంగా మహంకాళి బోనాల పండుగ

సమర్పించారు. బోనాల జాతర సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొన్నది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

**అమ్మవారి దర్శనంలో హర్యానా గవర్నర్**

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు.

**అమ్మవారి దర్శనంలో సీఎస్**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమె బోనం ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**భారీ బందోబస్తు..**

సికింద్రాబాద్ ఉజ్జయిని ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీభద్రత ఏర్పాటుచేశామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎప్పటిలాగానే బోనాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బోనాలకు అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ నుండి 1500 మంది బందోబస్తులో విధుల్లో ఉన్నట్లు తెలిపారు. మహిళల భద్రత దృష్ట్యా షి టీమ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో బోనాలు కొనసాగుతున్నాయన్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నామని సీపీ తెలిపారు.

## పెద్దవాగు ఘటన బాధాకరం

జరిగిందన్నారు. ప్రాజెక్ట్ ఆనకట్ట తెగడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని, పెద్దవాగు ప్రాజెక్ట్ వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని స్పష్టం చేశారు. 1989లో ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిందని, ఉమ్మడి రాష్ట్రం ప్రాజెక్టు అని, గత ప్రభుత్వాల కో ఆర్డినేషన్ లేదని, ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేతలో అధికారుల నిర్లక్ష్యం తేలిందని మంత్రి తుమ్మల అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీ ప్రభుత్వంతో మాట్లాడి పెద్దవాగు ప్రాజెక్ట్ రీ డిజైన్‌తో నిర్మాణం చేస్తామని, ప్రాజెక్టు నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని తెలిపారు. తాను మంత్రిగా ఉన్నానంటే ఈ ప్రాంత ప్రజలు ఆశీర్వాదమని, రేవంత్ రెడ్డి పాలనలో తమది ప్రజా ప్రభుత్వమని.. అందరినీ ఆదుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కాగా భద్రాద్రి జిల్లా, అశ్వారావుపేట మండలం, గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. 1975లో ఈ ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం నిర్మించింది. అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామ సమీపంలో ఈ ప్రాజెక్టు నిర్మితమైంది. అయితే రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ ప్రాజెక్టు తెలంగాణలో మిగిలిపోగా దీని కింద సాగయ్యే ఆయకట్టు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో భాగమైంది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఇరు రాష్ట్రాలతో అనుబంధం ఏర్పడింది.

## ఆ విషయంలో నెహ్రూ తర్వాత మోడీనే

పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధాని మోడీ చరిత్ర సృష్టించారని కేంద్ర మంత్రి చెప్పారు. చరిత్రలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందని, ఆయణ్ని ఎన్నికల్లో ఓడించాలని కుట్రలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. దేశంలో సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీనే అని కార్యకర్తలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

**ఆర్టికల్ 370రద్దు బీజేపీ ఘనతే..**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి జవహర్ లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నరేంద్ర మోడీ ఘనత సాధించారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100సీట్లు కూడా సాధించలేదు కానీ రాహుల్ గాంధీ మాత్రం తానే ప్రధానమంత్రి అయిపోయినట్లు ఊహల్లో తేలిపోయారని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న పార్టీని మ్మొదటిసారి చూశానని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్ ప్రచారం చేసుకోవచ్చని కానీ దేశ వ్యతిరేక శక్తులు, తీవ్రవాద శక్తులు చాప కింద నీరులా వ్యాపించి బీజేపీకి వ్యతిరేకంగా అనేక కుతంత్రాలు చేశాయన్నారు. ఓడిపోయిన తర్వాత అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని ధ్వజమెత్తారు.

**ఉగ్రవాదం అణచివేసిన ఘనత మోడీదే..**

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి బాగా పెరిగిపోయినట్లు దేశ ప్రజలు గ్రహించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అందుకే మూడుసార్లు ఎన్డీయేకి పట్టం కట్టారన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా అణచివేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో బాంబుపేలుళ్లతో ప్రజలు వణికిపోయారు. బొగ్గు కుంభకోణం, కామన్ వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు రూ.12లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన ఆరోపించారు. మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులు వచ్చాయని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. లోక్ సభ జరగకుండా అడ్డుపడటం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ వ్యవహరించేందుకు సిద్ధమైందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## కేంద్రంలో కుప్పకూలనున్నబీజేపీ ప్రభుత్వం

బెంగాల్ ప్రజలు బీజేపీతో పోరాడి ఆ పార్టీని వెనక్కి నెట్టేశారని అన్నారు. ఢిల్లీ గద్దెపై కూర్చున్న పాలకులు మరి కొద్దిరోజులు మాత్రమే అధికారంలో ఉంటారని చెప్పారు. లోక్‌సభలో కూడా ఇదే మాట చెప్పానని, మళ్లీ ఈరోజు కూడా అదే మాట చెబుతున్నానని అన్నారు. అతి తర్వలోనే కేంద్ర ప్రభుత్వం కుప్పకూడం ఖాయమని అన్నారు.

**నిధులు ఆపేశారు..ప్రజలే గుణపాఠం చెప్పారు**

టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ, బెంగాల్‌లు నిధులను బీజేపీ ఆపేసిందని, ఇందుకు ప్రతిగా లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం 400 సీట్లు గెలుచుకోకుండా 240 సీట్లకే పరిమితం చేశారని చెప్పారు. టీఎంసీపై ఈడీ, సీబీఐలను ఉసిగొల్పినప్పటికీ విజయం సాధించలేకపోయారని అన్నారు. సందేశ్ ఖాలీ ఘటనపై వక్రభాష్యాలు చెప్పి బెంగాల్‌ను అప్రతిష్ట పాలు చేయాలని బీజేపీ ప్రయత్నించినప్పటికీ అక్కడి ప్రజలు తమకు బాసటగా నిలిచారని, ఇదే లోక్‌సభ సీటులో 3.50 లక్షల ఓట్లను బీజేపీ కోల్పోయిందని వివరించారు. 1993లో పశ్చిమబెంగాల్‌లో జరిగిన నిరసనలపై కాల్పులు జరపడటంతో మృతి చెందిన 13 మంది స్మృత్యర్థం టీఎంసీ ఏటా ఈ షాహిద్ దివస్ (అమరవీరుల దినోత్సవం) జరుపుతుంది.

## మోదీ మాట్లాడేటప్పుడు సభలో అడ్డుపడకండి

ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు బీజేడీ నేత సస్మిత పాత్ర తెలిపారు. ఈనెల 22 నుంచి ఆగస్టు 12 వరకూ పార్లమెంటు వర్షాకాల బడ్జెట్ సమావేశాలు జరుగనుండగా, 23వ తేదీ సోమవారంనాడు 2024–25 సంవత్సరానికి పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# మువ్వాకు శుభాకాంక్షలు తెలియజేసిన చింత నిప్పు కృష్ణ చైతన్య





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ముువ్వా విజయబాబు హైదరాబాద్ లోనీ ఐ డి సి కార్యాలయంలో భాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి ముువ్వా విజయబాబు కి శుభాకాంక్షలు తెలియచేసిన చింతనిప్పు కృష్ణ చైతన్య. అనంతరం కృష్ణ చైతన్య మిత్ర బృందం ముువ్వా కి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియచేసారు.

# బెదిరింపులకు భయపడకండి..అండగా నేనున్నా

## - ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ బరోసా



**రాజేంద్రనగర్,జులై 21 :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులను వేధింపులకు గురి చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హెచ్చరించారు.డబ్బు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి,వారిని పట్టించాలని ఆయన కరస్పాండెండ్లకు సూచించారు.గత కొన్ని రోజులుగా రాజేంద్రనగర్ సర్కిల్ వరిధిలోని ఆదిత్య టాలెంట్ స్కూల్,సెంట్ ఆంథోనిస్ స్కూల్,గీతాంజలి జూనియర్ కాలేజీ,వైష్ణవి జూనియర్ కాలేజీలతో పాటు మరికొన్ని పాఠశాలలకు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులమంటూ గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చందాలు ఇవ్వాలని,లేని పక్షంలో ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారని, పుస్తకాలు అమ్ముతున్నారని నానా హంగామా సృష్టించి భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో వారి వేధింపులు తట్టుకోలేక రాజేంద్రనగర్,గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసి తమ గోడు చెప్పుకున్నారు.దాంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ డిసిపికి ఫోన్ చేసి పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి,పోలీస్ సహకారం అందించాలని సూచించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్,గండిపేట్ మండలాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు,ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను విద్యార్థి సంఘాల నాయకులమంటూ బెదిరించే వారించే వారిని పోలీసులకు పట్టించి,వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాల నిఘా కొనసాగించాలని సూచించారు.ఏ ఒక్క పాఠశాల కరస్పాండెంట్,యజయాని ఆందోళన చెందవద్దని మీకు అండగా నేను ఉన్నాను, ప్రభుత్వం ఉందని ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యేను కలసిన వారిలో రాజేంద్రనగర్,గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ప్రభాకరాచారి,ఆనంద్,శ్రావణ్ కుమార్,నర్సింహారెడ్డి, ప్రతినిధులు ఎస్.జయప్రకాష్, ఎస్ఆర్.రజినీ కాంత్, డా సంజీవ,కరుణాకర్,బోయ లక్ష్మణ్,మనోహర్, కిరణ్,శ్రీనివాస్ రావు,రాజేందర్,సందీప్, మధుసూదన్,భీమయ్య,వాజీద్,సలీమ్, ప్రభునందన్,రఫీ,ఐలయ్య,ప్రకాస్సింగ్,ముస్తాక్, భాస్కర్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

# వీరభద్రచారి కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం

## - టిబెటన్ డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ


## - న్యూఢిల్లీలో అట్టహాసంగా అవార్డు స్వీకరణోత్సవం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఖమ్మంజిల్లాకు చెందిన రామడుగు వీరభద్రచారికి ఐకానిక్ పీస్ ఆవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారిచే అత్యంత ప్రాచుర్యం పొందిన ఐకానిక్ పీస్ గౌరవ డాక్టరేట్ ఆవార్డును టిబెటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య యేషి పుంట్సోక్ చేతుల మీదుగా వీరభద్ర చారి అందుకున్నారు. శనివారం రాత్రి న్యూఢిల్లీలోని రఫీ మార్గ్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా రఫీ మార్గ్ లో జరిగిన వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఖమ్మంలోని వీడియోస్ కాలనీకి చెందిన రామడుగు వీరభద్రచారి ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు దాదాపు 430 మందికి సురక్షిత కాన్పుల వైద్య సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ ఆవార్డు దక్కింది. ఐకానిక్ పీస్ ఆవార్డు కౌన్సిల్ వారిచే వీరభద్రచారి 1984లో గ్రామ అధికారి పట్వారి జాను, 2000 సంవత్సరంలో రెవిన్యూ గ్రామ పరిపాలన అధికారిగాను, గ్రామ అభివృద్ధి అధికారిగాను, 2017లో రిజర్వ్ పంచాయితి అధికారిగాను వివిధ హెూదాలలో ఆయన విధులు నిర్వహించారు. 2015లో ఆయన పదవి విరమణ పొందారు. ఆలోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వంశపారపర్యంగా వైద్ సేవలనుకొనసాగిస్తూ ఉండేవారు. ఆయన చేసిన సేవలకుగాను గతంలో సంగం అకాడమీ వారిచే నేషనల్ యూనివర్శిటి ఆవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే రవీంద్రనాధ్ ఠాగుర్, ప్రైడ్ అవార్డు 2024, విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వారిచే విశ్వకర్మ లెజెండరీ ఆవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్ వారికి గౌరవ డాక్టరేట్ ఆవార్డులను పొందారు. రామభద్ర ఆయుర్వేద మూలిక యోగ పీఠం ఖమ్మం వారిచే ప్రతి ఆయుర్వేద ఇమ్యూనికేషన్ స్వర్ణబిందు ప్రాశన ఉచిత చుక్కల మందును అందిస్తూ వస్తున్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రస్తుతం ఆయన న్యూఢిల్లీలో జరిగిన వేడుకల్లో అట్టహాసంగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి విజయ్ సంప్లా, రాజ్యసభ సభ్యులు నరేష్ బన్సల్, ఐపీఎస్ అధికారి సచిన్ గుప్తా, నేపాల్ రాష్ట్ర పునర్ స్థాపన మంచ్ బిష్ణు ప్రసాద్ బర్యల్, అంతర్జాతీయ సింగర్ బ్రహ్మ పాల్, ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ చైర్ పర్సన్ సుస్మిత పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముువ్వా ను అభినందించిన ఎమ్మెల్యే కోరం, డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ ముువ్వా విజయ్ బాబును ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు అభినందించారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో పాల్గొనడానికి కామేపల్లి మండలం నుండి దాదాపు వందమందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు వాహనాలలో వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ గా బ్యాంకు అభివృద్ధికి ఎంతో సేవలు చేశారని, గత సార్వత్రిక ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని, ఏ పార్టీ లో వున్నా క్రమశిక్షణ గల కార్యకర్త లా పని చేసేవారని, కొనియాడారు. ముువ్వా విజయబాబు కు చైర్మన్ పదవి రావడానికి సహకరించి, బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్, పులిగండ్ల మాధవరావు, తోటకూరి శివయ్య,కొమ్మి నేపల్లి మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, చల్లా రామకృష్ణ బండి ఉపేందర్, బద్దల శేఖర్, బండి లక్ష్మీ నర్సు, జలగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

## - పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన

## - నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించి.. భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో బానోత్ ఉత్తేజ్

## - విజయం ఖాయమంటున్న యూత్ నాయకులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో ఖమ్మం నగరానికి చెందిన యూత్ నాయకుడు బానోత్ ఉత్తేజ్ పోటీలో నిలిచాడు. మూడు రోజుల క్రితమే "విత్ ఐవైసీ" యాప్ ద్వారా నామినేషన్ దాఖలు చేశాడు. యూత్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న ఉత్తేజ్ కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులు, ఏళ్లుగా వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉండడం లాంటి అంశాలతో పాటు సేవా దృక్పథం కలిగిన ఉత్తేజ్ విజయం ఖాయమని జిల్లాలోని యూత్ నాయకులందరూ పేర్కొంటున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో యూత్ నాయకులందరూ వారి అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉత్తేజ్ కోరుతున్నాడు.

# భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద 22.07.24 సాయంత్రం 06:51గం నీటి ప్రవాహం 43 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు.


తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి

### -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఐటీడీఏ మరియు పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం మరియు తర్వాత తీసుకో వలసినచర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు. ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలనికలెక్టర్ ను కోరారు. రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా ఆర్డిఓ కొత్తగూడెం మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఈరోజు సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్దించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది, వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ మరియు రోడ్లు భవనాల ఇంజనీర్లతో మాట్లాడుతూ వరద వల్ల తెగిపోయిన రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు వద్ద జరిగిన డ్యామేజీ కి ముందుగా గ్రావెల్ పోసి ప్రజారావాణా కి ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు. వర్షాలు తగ్గాక శాశ్వత ప్రాతిపదికన రోడ్డు రిపేరు చేయొచ్చు అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో శిథిలావస్థ లో వున్న భవనాలు గుర్తించి వెంటనే అట్టి భవనాలను కూల్చివేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వాటి స్థానంలో తాత్కాలికంగా షెడ్లు లేదా వేరే భవనంలోనికి పాఠశాలలు మార్చాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ వరద వల్ల అశ్వరావుపేట మండలంలోని వరి పొలాలు ఎంత మేరకు నష్టపోయాయో సర్వే సిద్ధం చేయాలన్నారు, పత్తి పొలాలకు, ఆయిల్ ఫామ్ తోటలలో ఎంతవరకు ఎంత మేరకు ఇసుక మేటలు పేరుకు పోయాయో తనిఖీ చేయాలన్నారు. నష్టపోయిన రైతులు తదుపరి ఏ పంట వేయాలి అనుకున్నారో తెలుసుకుని వారికి తగిన విత్తనాలు అందజేయాలన్నారు. నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతు కి ప్రభుత్వ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ కి తెలియజేయాలని,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని, ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉ ంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై ప్రొద్దుటూరు గ్రామంలో అంబరాన్నంటిన సంబరాలు

### -సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకధాటిగా రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు రైతులు యువకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అధికారం చేపట్టిన 8 నెలల్లో అమలు చేసిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని విడుతల వారీగా ఇవ్వడంతో వడ్డీలకే సరిపోయాయని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నం బ్రహ్మచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేజొనేన్స్ స్కూల్ లో మెహంది సంబరాలు







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ నందు గల ప్రముఖ రేజోనేన్స్ ఉన్నత పాఠశాల శనివారం మెహంది సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయమైన దుస్తులు ధరించి ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. విద్యార్థినులు, చిన్నారులు తాము అలంకరించుకున్న చేతులకు పెట్టుకున్న మేహందిలను చూపిస్తూ సందడి చేసారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్, కరెస్పాండెంట్ నీలిమా మాట్లాడుతూ తెలంగాణా విభిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు, కళలకు పుట్టినిల్లు అని, వాటిని నేటి తరానికి అందిచాలనే ఉద్దేశంలో ఈ సంబరాలు నిర్వహించామన్నారు. ఆషాడమాసంలో గోరింటాకు ను ఉపయోగించడం మన సంస్కృతులో భాగమని అటువంటి సంస్కృతి, సాంప్రదాయాలకు నేటి తరం చిన్నారులకు అందించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహింస్తున్నామని వారు తెలిపారు మొక్కల నుండి సేకరించిన మేహందిలో అనేక ఔషదగుణాలున్నాయని, వాటివలన అనేక రకాల చర్మ రుగ్మతలు నివారిన్చాబడతాయని వారి తెలిపారు. స్కూల్ స్థాయినుండి చిన్నారులలో అన్నింటా అవగాహనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు. ఈ సంబరాల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాద్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం-బోనకల్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జగన్నాథపురం వద్ద ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అదే విధంగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఆటోలు ఆరుగురు ప్రయాణిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108లో ఆసుపత్రికి తరలించారు. చింతకాని ఎస్సై నాగుల్ మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
సోమవారం 22 -07- 2024


### రాజేష్ సెటైరికల్ పంచులతో...

# బిఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి..!

- బిఆర్ఎస్ ను ఆట ఆడుకుంటున్న కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ రాజేష్
- బిఆర్ఎస్ పై సెటైరికల్ పంచులతో విరుచుకుపడుతున్న రాజేష్
- ఎలక్షన్స్ అయిపోయినా బిఆర్ఎస్ ను వదలని రాజేష్
- ఎలక్షన్స్ ముందు రాజేష్ వీడియోలతోనే కాంగ్రెస్ సోషల్ మీడియాకు హైప్
- ఎలక్షన్స్ లో సెలబ్రిటీ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ లను దింపిన బిఆర్ఎస్
- వాళ్ళందరిని తుంగలో తొక్కిన రాజేష్ వీడియోలు



సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్
కాగితోజు రాజేష్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** గత అసెంబ్లీ ఎన్నికల ముందు అన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాను విపరీతంగా వాడుకున్నాయి. బిఆర్ఎస్ పార్టీ ఐతే ఏకంగా సెలబ్రెటీ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ లను విపరీతంగా ప్రచారానికి వాడింది.వారందరినీ తుంగలో తొక్కుతూ బిఆర్ఎస్ పార్టీని ఒక ఆట ఆడుకున్నాడు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్,ఉస్మానియా పీహెడీ విద్యార్థి రాజేష్.బిఆర్ఎస్ పై,కెసిఆర్ పై సెటైరికల్ పంచులతో బిఆర్ఎస్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు. రాజేష్ వేసే సెటైరికల్ పంచులతో బిఆర్ఎస్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అయ్యిందనే చెప్పాలి.ఎందుకంటే బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనాయకులు,మంత్రులు, రాజేష్ గురుంచి చర్చించుకోవడం, రాజేష్ గురుంచి ఆరా తీయడం గమనార్హం.

**లాజికల్ గా,సెటైరికల్ గా రాజేష్ పంచులు**

రాజేష్ వేసే పంచులు మాములుగా ఉండవు.బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైన విధానాన్ని,కెసిఆర్ ఫెయిల్యూర్ ను,వారి తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తి చూపుతూ లాజికల్ గా ,సెటైరికల్ పంచులతో వారిపై విరుచుకుపడుతూ బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ గా రాజేష్ సక్సెస్ అయ్యారు.ఎలక్షన్స్ వరకు కూడా గత పదేళ్లుగా అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియాలో సరైన వారియర్స్ లేకుండా కాస్త వీక్ గా ఉండే ఆలాంటి సమయంలో రాజేష్ రాకతో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాకు వెయ్యి ఏనుగుల బలం చేకూరినట్లైంది.ఓయూ లో ఉంటూ పీహెడీ చేస్తూ సమయం దొరికినప్పుడల్లా బిఆర్ఎస్ ను ఆడుకుంటున్నారు.ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ విమర్శలు చేసినప్పుడల్లా వారికీ అదిరిపోయే కౌంటర్ ఇస్తూ వారికీ చుక్కలు చూపిస్తున్నారు సోషల్ మీడియా వారియర్ రాజేష్.

**ఎవరీ ఈ ......రాజేష్ ?**

ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన కాగితోజు లక్ష్మి రమేష్ దంపతుల కుమారుడు రాజేష్ ఉన్నత చదువులు చదువుకుంటూనే సోషల్ మీడియాలో వీడియోలో చేస్తుండే వాడు.అలా చేస్తూ చేస్తూ బిఆర్ఎస్ అధికారంలో ఉండగానే వారిపై ఓ నిరుద్యోగిగా తన ఆవేదన వ్యక్తం చేస్తూ,కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ వీడియోలు చేశారు.ఉన్నత విద్యావంతుడైన రాజేష్ మంచి కంటెంట్ ఉన్న వీడియోలతో




సోషల్ మీడియాలో పాపులర్ అయ్యారు. రాజేష్ వేసే సెటైరికల్ పంచులు ప్రజలకు మరింత దగ్గర చేశాయి.రాజేష్ అలా సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా మారారు.అనంతరం కాంగ్రెస్ పార్టీతో ఆయన ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా సాగింది.మొన్నటి ఎలక్షన్స్ లో రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు వారి వారి నియోజకవర్గాల్లో రాజేష్ తో ప్రచారం చేయించుకోవడంతో పాటు పర్సనల్ గా వారిని గెలిపించాలంటూ రాజేష్ తో వీడియోలో చేయించుకున్నారంటే, రాష్ట్ర యువతలో,సోషల్ మీడియా లో రాజేష్ ప్రభావం ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.

# మైలార్ దేవులపల్లి డివిజన్ లో ఘనంగా బోనాల పండుగ







**రాజేంద్రనగర్, తెలంగాణ ముచ్చట్లు :** ఆషాడ బోనాల బోనాల పండుగను పురస్కరించుకొని మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్,లక్ష్మీగూడ,దుర్గా నగర్,పాత ఉడంగడ్డ,ఎన్టీఆర్ నగర్,తదితర బస్తీలలో మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా డప్పువాయిద్యాల డప్పు వాయిద్యాలు, డీజే చప్పుళ్ళ,పోతురాజుల విన్యాసం,యువకుల కేరింతలు,శివ సత్తుల పూనకాలతో అమ్మవారి ఆలయాల వద్దకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ దేవతలకు బోనాలు, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల ఊరేగింపులో రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సంవత్సరం అమ్మవారు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటల తో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.ప్రతి సంవత్సరం కోరిన కోరికలు నెరవేర్చే పోచమ్మకు బోనాలతో మొక్కులు చెల్లిస్తామని,మమ్ములను..మా గ్రామాన్ని పిల్లాపాపలతో చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని కోరుకున్నామని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.డివిజన్ లోని వివిధ కాలనీలో పట్టణవాసులు పోచమ్మ ఆలయం వద్ద బోనాలు సమర్పించి ముక్కులను తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 30 ఏండ్ల తర్వాత స్నేహితులు ఒకచోట కలవడంతో వారి ఆనందానికి అవధులు లేవు..



**మహబూబ్ నగర్,జూలై 21 :** ఇప్పటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994- 95 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.పూర్వ విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాల తరువాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు.ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు..వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను,జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు.నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను,తోటి మిత్రులనున ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు,అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు.ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...గత 30 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మతులు,తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని,వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని,ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు.విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.30సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు శాలువా,మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముంత యాదయ్య,ఇప్పనారాయణ,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి,రామకృష్ణ,భైరి యాదయ్య, బాలస్వామి,అబ్దుల్లా,బాలరాజు,శ్రీహరి,మల్లేష్, తిరుపతయ్య,ఆనంద్,సత్యం పుష్ప,మాధవి,వనజ, మల్లీశ్వరి,వెంకటేశ్వరి,అనిత,గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు న్యాయం చేయండి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కే రామకృష్ణ

**కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు :** వేలేరుపాడు మండలంలో పెద్దవాగు ప్రాజెక్టు వలన నష్టపోయిన వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మండలంలోని అల్లూరి నగర్, మేడేపల్లి, మాదారం, ఉదయ్ నగర్ తదితర గ్రామాలలోని పెద్దవాగు ప్రాజెక్ట్ వరద బాధితులను జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ఆయా గ్రామాల్లో పర్యటించారు. వరద వలన తీవ్రంగా నష్టపోయారని ఇల్లు పంటలు పశువులు మేకలు ఇంటి సామాగ్రితో అనేక విధాలుగా నష్టపోయారని వాపోయారు. అనేక చోట్ల రహదారులు తెగటం, విద్యుత్ స్తంభాలు పడిపోవడం వలన బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకపోవటం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఓవైపు గోదావరి వరదలు మరోవైపు వాగుల వరదల వలన ప్రతి ఏడాది విలీన మండలాల్లో వేల కుటుంబాలు నష్టాన్ని చవిచూస్తున్నాయన్నారు. ప్రభుత్వం వారికి శాశ్వత పరిష్కారం చూపించనంతవరకు వారికి ఆ కష్టాలు తప్పవు అన్నారు. గత పాలకులు సరైన క్రమంలో ప్రాజెక్టుల మరమ్మతులు చేపట్టినట్టయితే ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాజెక్టులు వలన నష్టం జరగకుండా ఉండేదన్నారు. ప్రాజెక్టు ప్రభావం ఎక్కువ ఆంధ్రాలో ఉండటం వలన గత పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి ఉంటే ఈరోజు ఇంతటి నష్టం జరిగేది కాదన్నారు. గత ప్రభుత్వం కనీసం ప్రాజెక్టుల వైపు చూసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మండల ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి అన్నారు. అనంతరం వరద బాధితులకు మేడేపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి వారికి కల్పించిన సౌకర్యాలను చూశారు . అలాగే పునరావాస కేంద్రాల్లో ఆహారం అందిస్తున్న తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసాని ఇచ్చారు. అలాగే పోలవరం నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలని అన్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com